ఫర్టిలైజర్ షాపు తనిఖీ

రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న ఏడీఏ

బెజ్జూర్, ఫిబ్రవరి 12 : మండల కేంద్రంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఫర్టిలైజర్ షాపును సోమవారం కాగజ్‌నగర్ ఏడీఏ మనోహర్ తనిఖీ చేశారు. ఫర్టిలైజర్ స్టాక్, పంపిణీ చేసిన రిజిస్టరులను ఆయన పరిశీలించారు. వానాకాలం సీజన్‌లో ఎరువులు ఆయా గ్రామాలకు తరలించగా షాపులో ఎరువులకు సంబంధించిన ఎలాంటి నిల్వలు లేవని సహకార కార్యదర్శి ఏడీఏకు వివరించారు.

రోడ్డుపై సూచిక ఏర్పాటు

కౌటాల, ఫిబ్రవరి 12 : రోడ్డు భద్రత మాసంలో భాగంగా మండలంలోని గురుడుపేట గ్రామశివారులోని మూల మలుపు వద్ద రోడ్డుపై వేగ నిరోధం కోసం ఎస్సై మధుకర్ బ్రేకర్‌లు ఏర్పాటు చేశారు. రోడ్డుకు ఇరువైపులా తెల్లటి డ్రమ్ములపై స్టాప్, గో స్లో అనే అక్షరాలను ఎరుపు, నలుపు రేడియంతో అంటించారు. వాహనదారులు వేగాన్ని తగ్గించి సురక్షితంగా గమ్య స్థానాలకు చేరాలని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ తోపాటు హెల్మెట్ ధరించాలన్నారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఆయన సూచించారు.

16 న వైద్య శిబిరం

రెబ్బెన, ఫిబ్రవరి 12: బెల్లంపల్లి ఏరియాలోని గోలేటిటౌన్‌షిప్ లోని సీఈఆర్ క్లబ్‌లో ఈనెల 16న బెల్లంపల్లి ఏరియా సింగరేణి సేవా సమితి ద్వారా ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తామని బెల్లంపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.పరిసర ప్రాంతాల ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

I,TATIPELLY GIREESH (OLD NAME) S/O RAJESHWAR TATIPELLY R/o H:No : 11-13/1,Old Post Office Road ,Asifabad, Is Here By Declare That, Hence Change My Name As 'TATIPALLI GIRISH' (New Name) Holding Passport No.L7404085 Dt.20-02-2014 To 19-02-2024 Issued At Hyderabad, Hence Declared.

CHANGE OF NAME

★I, PENTA SINDHOORI W/o. VAMSHI KRISHNA DARAVASTU R/o. 2-83/44/D1, INDIRA NAGAR, NIRMAL, TS. HENCE FORTH SHALL BE KNOWN AS DARAVASTU SINDHOORI.
NT-paramesh goud

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

ఘనంగా మార్కండేయ జయంతి

- కనుల పండువగా శోభాయాత్ర
- అలరించిన మహిళల కోలాటం

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 12: శ్రీ భక్త మార్కండేయ జయంతిని జిల్లా కేంద్రంలోని పెద్దవాగు సమీపంలోని ఆలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అదే ఆలయం నుంచి మార్కండేయ స్వామి చిత్రపటంతో జిల్లా కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు ఏకరూప దుస్తులను ధరించి భక్తి పాటలతో ఆడిన కోలాటం అలరించింది. అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పద్మశాతా సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు నాయకులు లింగయ్య, ధర్మయ్య, శ్రీకాంత్, శ్రీనివాస్, సంజీవ్, మోహన్,మధుకర్, ప్రణయ్, నవీన్, తిరుపతి, వెంకన్న, విజయ, సునీత, పుష్ప, జయ తదితరులు పాల్గొన్నారు.

- రెబ్బెనలో..

రెబ్బెన, ఫిబ్రవరి 12: గోలేటి గ్రామంలో సోమవారం మార్కండేయ జయంతిని పురస్కరించుకొని గోలేటి పద్మశాలీ వెల్ఫేర్ సోసైటీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించినట్లు ఆసోసైటీ మండలాధ్యక్షుడు మారిన వెంకటెశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో గోలేటి పద్మశాలీ వెల్ఫేర్ సోసైటీ అధ్యక్షుడు గుండేటి వీరస్వామి , ప్రధాన కార్యదర్శి మాంతు సమ్మ య్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి జోర్రిగల సత్యనారాయణ, మహిళలు మారిన స్వరూపరాణి, మాంతు మంగ, భోగ శ్రీదేవి, మొరే జయశ్రీ, బండి శోభారాణి పలువురు ఉన్నారు.

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన మార్కండేయ శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

ఆసిఫాబాద్: భక్త మార్కండేయ ఉత్సవాల్లో కోలాటం ఆడుతున్న మహిళలు



రెబ్బెన: గోలేటిలో మార్కండేయ చిత్రపటానికి పూజలు చేస్తున్న పద్మశాలీ కులస్తులు

డంప్‌యార్డ్‌ను తలపిస్తున్న వైన్‌షాప్

వైన్‌షాప్ ముందు పడేసిన ప్లాస్టిక్ గ్లాసులు, వాటర్ బాటిల్స్

పెంచికల్‌పేట్, ఫిబ్రవరి 12 : మండలకేంద్రంలోని ఆయుతి వైన్ షాప్ ముందు చెత్తతో డంప్ యార్డ్‌ను తలపిస్తున్నది. ఈ వైన్ షాపు పెంచికల్‌పేట్-బెజ్జూర్ ప్రధానరహదారి ఎల్లూరు టీ రోడ్డు బస్‌స్టాప్ ముందు ఉంది. కానీ వైన్‌షాప్ యజమానులు రాత్రం తా విచ్చలవిడిగా మందు అమ్ముతూ దాని చుట్టు పక్కలనే మద్యం సేవించి ప్లాస్టిక్ గ్లాసు లు, వాటర్ బాటిల్స్, బీరు సీసాలు ,స్టఫ్ కవర్లు ఎక్కడ పడితే అక్కడ చుట్టు పక్కల పా డేయడంతో అపరిశుభ్రంగా మారింది. దాని ముందే చెత్త డంపింగ్ యార్డ్‌ని తయారు చేశారు. కవర్స్ ,క్లాసులు గాలికి రోడ్డుపైకి, చుట్టు పక్కల నివాస ఇండ్లలోకి కొట్టుకుపోతున్నాయి. దీంతో చుట్టుపక్కల ఇళ్లవారు, ప్రయాణం కోసం ప్రధాన రహదారి బస్‌స్టాప్‌కు వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పరిశుభ్రతపై అడిగే నాథుడే కరువయ్యాడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని ముమ్మురంగా అధికారులు నిర్వహిస్తున్నారు. ఈ చెత్త మయమైన వైన్‌షాప్ దిక్కు అధికారులు కన్నెత్తి చూడడం లేదు. వైన్స్ యాజమాన్యం పరిశుభ్రత పాటించకపోవడం విడ్డూరంగా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి యాజమాన్యం పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సింగరేణిలో క్రీడలకు పెద్దపీట

విజేతలకు బహుమతులు అందజేస్తున్న జీఎం రవిప్రసాద్

రెబ్బెన, ఫిబ్రవరి 12 : బెల్లంపల్లి ఏరియాలో క్రీడలకు పెద్దపీట వేస్తున్నామని ఏరియా జీఎం రవిప్రసాద్ స్పష్టం చేశారు. గోలేటిటౌన్‌షిప్‌లోని సింగరేణి ఉన్నత పాఠశాల క్రీడా మైదానం లో సోమవారం బెల్లంపల్లి ఏరియా వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వార్షిక క్రీడాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్ ఇన్ బాస్కెట్, మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి తిరుపతి, ఏరియా ఎస్‌వోటూజీఎం మచ్చగిరి నరేందర్, సేవా సమితి ఉపాధ్యక్షురాలు నళిని , ఏరియా ఇంజినీర్ తిరుమల్‌రావు, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, పీవో ఉమాకాంత్, పీఈ వీరన్న, డబ్ల్యూపీఎస్‌అండ్‌ఏ కోఆర్డినేటర్ మురహరిరావు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్

ఆసిఫాబాద్, ఫిబ్రవరి12 : కందుల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ అన్నారు. సోమవారం మండలంలోని రౌట సంకపల్లిలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు కందులను దళారులకు అమ్ముకొని మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని సూచించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విమల, డీసీఎం రాజ్‌కుమార్, ఎపీఎం శ్రీనివాస్, సిబ్బంది సురేందర్ ఉన్నారు.

- అభివృద్ధి పనులకు భూమిపూజ

మండలంలోని కౌటగూడలో సోమవారం బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర రావు కల్వర్ట్, డ్రైనేజీ నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గ్రామంలోని కాల్వర్టు నిర్మాణానికి 6 లక్షల రూపాయల నిధులతో, డ్రైనేజీ నిర్మాణానికి రూ. 2లక్షల నిధులతో పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మణ్, నాయకులు భీమన్న, లక్ష్మణ్, అంబరావు, రాపర్తి శంకర్, తదితరులు ఉన్నారు.

రౌటసంకపల్లిలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

జడ్పీ సీఈవో బదిలీ

కొత్త సీఈవోగా అనిల్‌కుమార్

ఆసిఫాబాద్, ఫిబ్రవరి12: జిల్లా పరిషత్ సీఈవోగా విధులు నిర్వహిస్తున్న రత్నమాలను ప్రభుత్వం ఆదిలాబాద్ జిల్లాకు బదిలీ చేసింది. ఆమె స్థానంలో హైదరాబాద్ జేడీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అనిల్ కుమార్‌ను జిల్లా సీఈవోగా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో అదనపు సీఈవోగా విధులు నిర్వహిస్తున్న కుటుంబరావును ఆదిలాబాద్ అదనపు డీఆర్‌డీఓగా బదిలీ చేసింది. ఆయన స్థానంలో మంచిర్యాలలో విధులు నిర్వహిస్తున్న లక్ష్మినారాయణను ఆసిఫాబాద్ జిల్లాకు బదిలీ చేశారు.

యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

గోలేటిలో యువతకు వాలీబాల్ కిట్ అందజేస్తున్న ఎస్ఐ చంద్రశేఖర్

రెబ్బెన, ఫిబ్రవరి 12 : యువత క్రీడలపై ఆసక్తి పెంచుకొని మంచి మార్గంలో నడవాలని రెబ్బెన ఎస్ఐ చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండలంలోని గోలేటి శ్రీ భీమన్న క్రీడా మైదానంలో సోమవారం పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా గోలేటి యూత్‌కు వాలీబాల్ కిట్ అందించిన అనంతరం మాట్లాడారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, గ్రామంలో మంచి పనులు చేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని ఎస్ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో గోలేటి యూత్ ఉన్నారు.

వారంలోగా సమస్యలు పరిష్కరించాలి

- కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు

ఆసిఫాబాద్,ఫిబ్రవరి 12 :ప్రజావాణిలో కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను వారంలోగా పరిష్కరించాలని కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై అర్జీదారులు చేసుకున్న దరఖాస్తుల పరిష్కారం, తిరస్కరణ వివరాలను సంబంధిత అర్జీదారుడికి లిఖితపూర్వకంగా తెలియపర్చాలని సూచించారు. ఇప్పటివరకు వచ్చిన వాటిలో పరిష్కరించినవి, పెండింగ్లో ఉన్న వివరాలను ప్రతిరోజు నివేదిక అందించాలన్నారు. ప్రజావాణికి గైర్హాజరు అయిన అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, కాగజ్‌నగర్ ఆర్డీవో సురేశ్‌తో కలిసి జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు, నాయక్ తహసీల్దార్లతో ప్రజావాణి దరఖాస్తుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో అధికంగా భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు వస్తున్నాయన్నారు. మండల స్థాయిలో ఈ సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు. ధరణికి సంబంధించి వచ్చే దరఖాస్తులపై తహసీల్దార్లు ప్రత్యేకదృష్టి సారించి పెండింగ్‌లో ఉన్న వాటిపై వెంటనే పరిష్కారానికి చొరవ తీసుకోవాలన్నారు. ప్రజావాణిలో దరఖాస్తులు, ధరణిలో వచ్చే ఐచ్చికాలపై పూర్తిగా విచారణ జరి పి వాస్తవ నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల కోసం అవసరమైన ఏర్పా ట్లు చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హేమంత్ సహదేవరావు

ప్రయాణ ప్రాంగణమా.. పార్కింగ్ స్థలమా..?

కౌటాల బస్టాండ్‌లో పార్కింగ్ చేసిన బైక్‌లు

కౌటాల, ఫిబ్రవరి 12 : ప్రయాణికుల సౌకర్యార్థం మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో ఆర్టీసీ బస్సులు తప్ప ఇతర ప్రయివేటు వాహనాలు బస్టాండ్ ప్రాంగణంలోకి రాకూడదు. కానీ మండల కేంద్రంలోని బస్టాండ్ మాత్రం దానికి భిన్నంగా ఉంది. ఆర్టీసీ బస్సులు రోడ్డుపైనే ఆగుతుండగా ప్రయివేటు వాహనాలు బస్టాండ్‌లోపల ఉంటున్నాయి. ప్రతి రోజూ కనీసం 40కి పైగా బైక్‌లు, ఆటోలు, కార్లు బస్టాండ్‌లో పెడుతున్నారు. దీంతో ఆర్టీసీ బస్సు డ్రైవర్‌లు బస్సులను రోడ్డుపైన ఆపాల్సి వస్తున్నది. ప్రయాణికులు బస్సులు ఎక్కాలంటే బస్టాండ్ నుంచి రోడ్డు వరకు రావాల్సిందే. బస్సు దిగి బస్టాండ్ లోపలికి వెళ్లాలన్న ముందట పార్కింగ్ చేసి ఉంచిన బైక్‌ల సందుల్లోంచి వెళ్లాల్సిందే. ఇదీ కౌటాల బస్టాండ్‌లోని దుస్థితి. సంబంధిత అధికారుల స్పందించి ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని కోరుతున్నారు.

వందశాతం పన్ను వసూలు చేయాలి

కౌటాల, ఫిబ్రవరి 12: మండలంలోని అన్ని పంచాయతీల పరిధిలో వందశాతం ఇంటి పన్ను వసూలు చేయాలని కాగజ్‌నగర్ డీఎల్పీవో సురేశ్‌బాబు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజాపాలనలో గృహజ్యోతి, గ్యాస్ కనెక్షన్ దరఖాస్తు దారుల పరిశీలనను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి విద్యుత్ కనెక్షన్ వివరాలు, గ్యాస్ కనెక్షన్ వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. అదేవిధంగా పంచాయతీలో జీపీ అభివృద్ధి పనుల ప్రణాళికలపై పలు సూచనలు చేశారు. ప్రతి పంచాయతీలో వందశాతం ఇంటి పన్ను వసూలు చేయాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట ఎంపీవో మానిక, పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీకాంత్, విద్యుత్‌శాఖ అధికారులు ఉన్నారు.

కౌటాల: పంచాయతీ సిబ్బందికి సూచనలిస్తున్న డీఎల్పీవో సురేశ్‌బాబు

రెవెన్యూ భూమిని కాపాడాలని వినతి

పెంచికల్‌పేట్, ఫిబ్రవరి 12: మండల కేంద్రంలోని కాగజ్‌నగర్ ప్రధాన రహదారి హనుమాన్ విగ్రహం వెనుకాల ఉన్న ప్రభుత్వ భూమిని గ్రామస్తుల అవసరాల కోసం కేటాయించారని ఆ భూమిని కాపాడాలని నాయకులు బిట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ వెంకటేశ్వరరావుకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్వే నంబర్ 61 పక్కా రెవెన్యూభూమి అని ఎల్కపల్లి గ్రామస్తులు ఎన్నో సంవత్సరాల నుంచి శ్మశాన వాటికగా, దాని ముందర స్థలం యువకులు క్రీడా ప్రాంగణంగా వినియోగిస్తున్నారని తెలిపారు. అట్టి స్థలాన్ని ఫారెస్ట్ వారు ఎలాంటి ఆధారాలు లేకుండా క్వాటర్స్ నిర్మించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్ గౌడ్, దేవాజీ, నారాయణ, చందు, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఎస్అండ్‌పీసీల సమస్యలు పరిష్కరిస్తాం

- ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్.తిరుపతి

రెబ్బెన, ఫిబ్రవరి 12: ఎస్అండ్‌పీసీ డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్.తిరుపతి, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు బయ్య మొగిలిలు స్పష్టం చేశారు. గోలేటిటౌన్‌షిప్‌లోని కేఎల్ మహేంద్రభవన్‌లో సోమవారం ఎస్అండ్‌పీసీ ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేసి నూతన ఫిట్ కమిటీ ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. సెక్యూరిటీ గార్డ్‌ల కొరత, కన్వినెన్స్ ప్లాబం, నూతన షెల్టర్ల ఆధునీకరణ, ఎన్ మైనస్ వన్ విధానం రద్దు లాంటి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాజయ్య, ఖైర్ గూడ ఓసీపీ ఫిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్, నాయకులు రాజశేఖర్, తపస్‌మండల్, సుమిత్ర, సంతోషిని పలువురు ఉన్నారు.

- పిట్ కమిటీ ఎన్నిక

ఏఐటీయూసీ ఎస్అండ్‌పీసీ డిపార్ట్‌మెంట్ కొత్త పిట్ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్.తిరుపతి, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు బయ్య మొగిలిలు తెలిపారు. గోలేటి ఎస్అండ్‌పీసీ సెక్యూరిటీ గార్డ్స్ ఇన్‌చార్జిగా త్రిశూల్లా రమేశ్, కార్యదర్శిగా కందుల మల్లేశ్, సహాయ కార్యదర్శిగా ఎస్‌కె జహంగీర్, ఏ రిలే షిఫ్ట్ ఇన్‌చార్జిగా ముత్తే రమేశ్, బీ రిలే షిఫ్ట్ ఇన్‌చార్జిగా పంజాల శ్రీనివాస్, సీ రిలే షిఫ్ట్ ఇన్‌చార్జిగా గాండ్ల సత్యనారాయణలను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

మాట్లాడుతున్న ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి

నేటి యువతకు ఆదర్శం

పెంచికల్‌పేట్, ఫిబ్రవరి12: మండల కేంద్రానికి చెందిన ముప్పిడే సత్యనారాయణ సుశీల రెండో కుమారుడు నరేశ్ రెండు ప్రభుత్వ కొలువులు సాధించి నేటి యువకుతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. నరేశ్ గత కొన్ని నెలల క్రితం విడుదలైన పోలీస్‌కానిస్టేబుల్ ఫలితాల్లో సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపిక య్యారు. రెండు రోజుల క్రితం విడుదలైన గ్రూప్-4 ఫలితాల్లో జిల్లాలో తొమ్మిదవ ర్యాంకును సాధించాడు. సాధారణ కుటుంబంలో జన్మించి ప్రభుత్వ పాఠశాలలో ప్రైమరీ నుంచి ఉన్నత చదువులు చదివాడు. ప్రభుత్వ ఉద్యోగం సాధించిన సహచర మిత్రు లు సాయికుమార్, గణేశ్, సురేశ్ వారు చదివిన పుస్తకాలు, సలహాలు, సూచనలు పాటిస్తూ పోటీ పరీక్షలు రాశానని దానితోనే రెండు కొలువులు సాధించగలిగానని నరేశ్ తెలిపాడు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 12: జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వా లని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం (టియూడబ్ల్యూజే -ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సంపత్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్ఎం గార్డెన్‌లో టీయూడబ్ల్యూజే జిల్లా కార్య వర్గ సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చాలీచాలని వేతనాలతో జర్నలిస్టులు సామాజిక సేవా దృక్పథంతో పనిచేస్తూ అనేకమంది ఆర్థిక ఇబ్బం దులతో జీవనం సాగిస్తున్నారన్నారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు సరిగా పని చేయడం లేదని వెంటనే జర్నలిస్టులకు వైద్యం అందేవిధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టులకు రైల్వే పాసుల రాయితీ యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజే కట్టుబడి ఉందని పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రాలల్లో జర్నలిస్టు భవన్ కోసం స్థలం కేటాయించి జర్నలిస్టు భవన్ నిర్మాణం కోసం ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐజేయూ కౌన్సిల్ సభ్యుడు ఎస్ వేణుగోపాల్, జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాశ్‌గౌడ్, టీయూడ బ్ల్యూజే జిల్లా కోశాధికారి ఆడప సతీశ్, జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు, సురేశ్, నవీన్ గౌడ్, చంద్రకాంత్, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం అధ్యక్షులు బిక్కాజి, రమేశ్, సంయుక్త కార్యదర్శి అబ్దుల్ హన్నన్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవునూరి రమేశ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రాధేశం, వారణాసి శ్రీనివాస్, రాందాస్, యూనియన్ జిల్లా సభ్యులు తారు, నితేశ్, మిలిన్‌కుమార్, నౌషాద్, రఫిక్, శివ, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.